క్లుప్తంగా

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

సరుబుజ్జిలి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు సాయి రాజు, చాందిని, మహేష్, సవర రాజు మాస్టర్ మైండ్ సంస్థ నుంచి ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. ఈ మేరకు ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు వారిని అభినందించారు. 2023 విద్యా సంవత్సరంలో ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు గ్రూపుల వారిగా (మెరిట్) ఒక్కొక్కరు రూ.500 చొప్పున నగదు బహుమతి, మెరిట్ సర్టిఫికెట్‌ను సంస్థ నుంచి అందుకున్నారు. ఎస్ఎస్ఎస్ పీఓ దుగ్గివలస రాంప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

200 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న సురేష్ కుమార్

జలుమూరు: కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అంధత్వ నివారణ సంస్థ క్యాంప్ కోఆర్డినేటర్ ఎం.సాయి కుమార్ అన్నారు. శ్రీముఖలింగంలో కంటి వైద్యశిబిరం సోమవారం నిర్వహించారు. వైద్యశిబిరంలో 200 మందికి వైద్యుడు సురేష్ కుమార్ వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 35 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వీరిని విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేషన్‌కు తీసుకువెళ్లారు.

కొత్తూరులో 52 మందికి..

కొత్తూరు: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొత్తూరులో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర శిబిరం నిర్వహించారు. కొత్తూరు, భామిని, సీతంపేట, హిరమండలం మండలాలకు చెందిన 52 మందికి వైద్యుడు జానకిరామయ్య నేత్ర పరీక్షలు నిర్వహించారు. 24 మందికి అంతర కుసుములున్నట్లు గుర్తించారు. వీరికి శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఐఓఎల్ ఆపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు.

క్రైస్తవులపై దాడులు నివారించాలి



నిరసన తెలియజేస్తున్న క్రైస్తవ సంఘ నాయకులు

ఆమదాలవలస: మణిపూర్‌లో గత 66 రోజులుగా క్రైస్తవులపై జరుగుతున్న దాడులు నివారించాలని ఆమదాలవలస నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్, క్రైస్తవ సంఘాల నాయకులు కోరారు. క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని కంద్రపేట వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద శాంతి ర్యాలీ, నిరసన వ్యక్తం చేశారు. దాడులు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాస్టర్లు కిరణ్‌కుమార్, రాడ విజయ్‌కుమార్, జార్జ్ ముల్లర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎన్నికల అధికారులు

సారవకోట: సారవకోట, పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పీఆర్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం సోమవారం సారవకోట మండల కేంద్రంలో జరిగింది. అధ్యక్షుడిగా బి.ఆర్.జి.అరుణ, ఉపాధ్యక్షుడిగా జి.మధుకేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డి.వినోద్, సంయుక్త కార్యదర్శిగా లచ్చయ్య, కోశాధికారిగా హెచ్.రామదాసు, జిల్లా కౌన్సిలర్లుగా తిరుపతి పట్నాయక్, గార కృష్ణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎన్నికల అధికారులుగా ఆర్.తిరుపతిరావు, ఎస్.మాస హాజరయ్యారు.

కొత్తూరు: కొత్తూరు పాత తాలూక పరిధి కొత్తూరు, భామిని, హిరమండలం మండలాల్లో పనిచేస్తున్న ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ యూనిట్ ఎన్నికలు సోమవారం కొత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. కొత్తూరు యూనిట్ అధ్యక్షుడిగా ఎస్.మాస, ఉపాధ్యక్షుడిగా బి.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్.సోమశేఖర్, సంయుక్త కార్యదర్శిగా ఎ.బైయ్యంనాయుడు, కోశాధికారిగా బి.సోమేష్, జిల్లా కౌన్సిలర్‌గా-1గా బి.భవాని, జిల్లా కౌన్సిలర్-2 గా మోహన్ కుమార్ బెహర, మెంబర్‌లుగా కె.గోపాలకృష్ణ, మార్కండేయరావు ఏకగ్రీంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అజిత్ కుమార్ మిశ్రా, అరుణ్ కుమార్, బసవ రాంబాబు తెలిపారు.

25లోగా ఎల్సీడీసీ సర్వే పూర్తిచేయాలి

జలుమూరు: కుష్ఠ రోగులను గుర్తించే ఎల్సీడీసీ సర్వే ఈ నెల 25లోగా పూర్తిచేయాలని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్ కుమార్ అన్నారు. రావిపాడు గ్రామంలో ఎల్సీడీసీ సర్వేను సోమవారం పరిశీలించారు. జూన్ 26న ప్రారంభమైన ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా ఆరు వేలకు పైగా అనుమానిత కేసులు నమోదైనట్లు తెలిపారు. వైద్య సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

● స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస:

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు పంతులుపేట, అక్కివలస గ్రామాల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు నిర్దేశించిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందించేవారన్నారు. నేడు పార్టీలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా పథకాలు పంపిణీ జరుగుతోందన్నారు. ప్రజలు మళ్లీ సీఎం జగన్ రావాలని కోరుకుంటున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ సుధాకర్, వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, సచివాలయం కోఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి అజంతాకుమారి తదితరులు పాల్గొన్నారు

ఇంటింటికీ తాగునీరు..

ఆమదాలవలస రూరల్: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని తోటాడ, అక్కివరం, గోపీనగర్, మసాహెబ్‌పేట గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.2.12 కోట్లతో నిర్మించనున్న ఇంటింటా తాగునీటి కుళాయిల కార్యక్రమానికి సోమవారం శంకుస్థాపన చేశారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, సర్పంచ్ మెట్ట శారద, ఎంపీటీసీ తాంద్ర లక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు గురుగుబెల్లి నీలారావు, బెండి జయరాం, బెండి గిరిబాబు, తాంద్ర మోహనరావు, బెండి వెంకటరమణ, బెండి శ్యామలరావు, తాంద్ర మధుసూధనరావు, గురుగుబెల్లి నవీన్, తాంద్ర గోవిందరావు, కూటికుప్పల సన్యాసిరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సూర్యనారాయణ, జేఈ ఎం.చంద్రమౌళి పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: తోటాడలో తాగునీటి కుళాయిలకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

జగనన్న సురక్షతో ఉచిత సేవలు



పోలాకి: ఈదులవలసలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మబగాం, ఈదులవలస సచివాలయాల పరిధిలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోను పవిత్ర గ్రంథంగా చూస్తోందని తెలిపారు. రాష్ట్రంలో జగనన్నసురక్ష కార్యక్రమం ద్వారా మబగాం సచివాలయం పరిధిలో అత్యధికంగా 2462 వినతులు పరిష్కరించటంపై స్థానిక సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీని, అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, తహసీల్దార్ శ్రీరాములు, జేసీఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు, పార్టీ నాయకులు ధర్మాన లక్ష్మణదాస్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో..

ఆమదాలవలస రూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసుకువచ్చారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో రామచంద్రాపురం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. సర్పంచ్ చల్లా ఉష, ఎంపీటీసీ కొల్లి యమున, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, తహసీల్దార్ గణపతిరావు, పంచాయతీ కార్యదర్శి పి.రమణమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్

విద్యుత్‌శాఖ సిబ్బందిపై సభ్యుల ధ్వజం



మాట్లాడుతున్న ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ

మెళియాపుట్టి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. పలుశాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ కళ్యాణ్ మాట్లాడుతున్న సమయంలో.. పలు గ్రామాల్లో జగనన్న లేఅవుట్లకు నీటిసదుపాయం లేదని సభ్యులు ప్రశ్నించారు. ఏఈ స్పందిస్తూ.. త్వరలోనే వేయిస్తామన్నారు. అనంతరం విద్యుత్‌శాఖ అధికారి వివరణ ఇస్తున్న సమయంలో సభ్యులు ఆ శాఖ పనితీరుపై ధ్వజమెత్తారు. స్తంభాలు మార్చడానికి, ఇతరత్రా పనులు చేయడానికి వేల రూపాయల్లో నగదు కట్టించుకుని పనులు చేయడంలేదన్నారు. అడిగితే సిబ్బంది కొరత అని తప్పించుకోవడం సమంజసం కాదన్నారు. వీధి దీపాలు వేయడానికి ప్రైవేట్ వ్యక్తులకు సొమ్ములు చెల్లిస్తూ పనులు చేయాల్సి వస్తుందన్నారు. అత్యవసర సమయాల్లో ఫోన్లకు స్పందించడం లేదన్నారు. వెలుగు ఏపీఎం లలిత మాట్లాడుతూ పీఎంఎఫ్ఎంఈ, పీఎం ఈజీపీ పథకాలకు సంబంధించి పలువురు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. సర్పంచులు, ఎంపీటీసీల దృష్టిలో పెట్టి లబ్ధిదారులను ఎంపిక పలువురు సభ దృష్టికి తీసుకువచ్చారు. గత సమావేశంలో గోకర్ణపురం ఉపాధి క్షేత్ర సహాయకుడిపై ఫిర్యాదుచేసినా.. ఇంతవరకు విచారణ కూడా నిర్వహించలేదని ఏపీఓను సర్పంచ్ రవికుమార్ ప్రశ్నించారు. పైఅధికారుల దృష్టిలో పెట్టామని, వారంరోజుల్లో విచారణ చేస్తారని ఏపీఓ తెలిపారు.

సభలో గోకర్ణపురం సర్పంచ్ గందరగోళం ..

గోకర్ణపురం సర్పంచ్ రవికుమార్ తనతోపాటు గ్రామస్తులను తీసుకువచ్చి సభలో గందరగోళం చేసేప్రయత్నం చేశారు. దీనిని పలువురు సభ్యులు అడ్డుకున్నారు. సభా సంప్రదాయాలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ చంద్రకుమారి అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. జెడ్పీటీసీ గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు బైపోతు ఉదయ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యుడు భాస్కరదాస్, వైస్ ఎంపీపీ ఆదినాయుడు, రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ సవర ఈశ్వరమ్మ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాధవరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాలరాజు, ఎంపీడీఓ చంద్రకుమారి, తహసీల్దార్ సరోజిని, ఏఈ ధానకర్ణుడు, ఎంఈఓ పద్మనాభం పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకునే హక్కు 'కూన'కు లేదు



మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

ఆమదాలవలస: నియోజకవర్గ ప్రగతిని అడ్డుకునే హక్కు టీడీపీ మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఎవరించారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ ప్రశ్నించారు. స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఆమదాలవలస నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఆటంకలిగిస్తూ అధికారులను బెదిరించడం రవికుమార్‌కు తగదన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ తమ్మినేని సీతారాంపైన, ప్రభుత్వ అధికారులపైన కూన మాటలదాడికి దిగడం సహేతుకం కాదన్నారు. స్పీకర్ సీతారాం ఆధ్వర్యంలో నియోజకవర్గంలో రూ.157 కోట్లతో జల్‌జీవన్ మిషన్ పనులు కొనసాగుతున్నాయన్నారు. రూ.61 కోట్లతో శ్రీకాకుళం- ఆమదాలవలస రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారన్నారు. కొర్లకోట, రామచంద్రాపురం, వంజంగి, గ్రామాల సచివాలయాల నిర్మాణాలను నిలుపుదల చేసేందుకు కూన రవి కోర్టులను ఆశ్రయించడం తగదన్నారు. చీమలవలసలో జల్‌జీవన్ మిషన్ పనులను కోర్టు ద్వారా అడ్డుకున్నారన్నారు. ఈ పనులను పర్యవేక్షిస్తున్న డీఈని పురుష పదజాలంతో దూషించారని, పనులను ఆపేవేయాలంటూ హుకుం జారీ చేయటానికి ఆయనకు ఉన్న హోదా ఏమిటో చెప్పాలన్నారు. బలసలరేవు, శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు నిర్మాణం చేపడుతున్న గుత్తేదారులను ఫోన్లో బెదిరిస్తూ పనులు నిలుపుదల చేయాలంటూ కోరడం సహేతుకం కాదన్నారు. హనుమంతపురం రహదారి నిర్మాణాన్ని కోర్టు ద్వారా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కనుగులవలస గ్రామానికి, ప్రతిపక్ష నేత స్వగ్రామం పెనుబర్తికి కనీసం రోడ్డు సదుపాయం గత ప్రభుత్వ హయాంలో కల్పించుకోలేక పోయారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో టీడీపీ నాయకులపై ప్రజలే తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస: పార్వతీశంపేట సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ వైర్లు మార్పు, చెట్టు కొమ్మల తొలంపు చేపట్టనున్నారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ ఈఈ ఎస్.భయ్యన్నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రజలు సహకరించాలని కోరారు.

ఎరువుల పంపిణీకి చర్యలు

ఎల్.ఎన్.పేట: రైతులందరికీ ఎరువులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని ఏఓ పైడి లతశ్రీ అన్నారు. మండల కేంద్రంలో తన కార్యాలయంలో వ్యవసాయ శాఖ సహాయకులతో సోమవారం సమావేశమయ్యారు. ఎరువుల విక్రయంలో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఇప్పటికే అన్ని రైతు భరోసా కేంద్రాలకు డీఏపీ, యూరియా చేరుకున్నాయన్నారు. మొదటి విడతగా వచ్చిన ఎరువుల విక్రయం పూర్తయితే, రెండో విడతవి తీసుకువస్తామన్నారు. ఎరువులు కావాల్సిన రైతులు ఆర్‌బీకేలను సంప్రదించాలన్నారు.

చౌడేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజలు



కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

నరసన్నపేట: స్థానిక ఉమాసహిత సోమేశ్వరాలయ ప్రాంగణంలో గల చౌడేశ్వరి అమ్మవారి జయంత్యుత్సవాలను సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎంపీపీ ఆరంగి మురళి, వైఎస్సార్‌సీపీ నాయకుడు గుప్త తదితరులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పీఏసీఎస్ సీఈఓ మృతికి సంతాపం



పీఏసీఈఓ శాస్త్రి (ఫైల్)

బూర్జ: మండలంలోని పీఏసీఎస్ సీఈఓగా విధులు నిర్వహిస్తున్న పైడిమర్రి శాస్త్రి అనారోగ్యంతో విశాఖలోని ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం పొందుతూ సోమవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బూర్జలో 24 ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నారు. గత మూడు నెలలుగా సెలవులో ఉన్నారు. ఈ మృతి పట్ల మండల నాయకులు, అధికారులు, పీఏసీఎస్ సిబ్బంది సంతాపం తెలియజేశారు.

తొమ్మిది మందిపై కేసు నమోదు

కొత్తూరు: మండల కేంద్రంలో వంశధార నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎటువంటి అనుమతులు లేకపోవడంతో తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి సొంత పూచికత్తులపై విడిచిపెట్టినట్లు ఎస్ఐ ఎం. గోవిందరావు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గంగరాపు సింహాచలం, జిల్లా అధ్యక్షుడు సిర్లి ప్రసాదరావు, హిరమండలం టీడీపీ జెడ్పీటీసీ సభ్యుడు పొగిరి బుచ్చిబాబు, సరువరపు సింహాచలం, గవర శంకరరావు, రామకృష్ణ, శ్రీనివాసరావుతోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు.

నృత్య ప్రదర్శనలో శ్రేయ మిశ్రో ప్రతిభ

పాతపట్నం: విశాఖపట్నం రుషి కొండలోని వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో పాతపట్నం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన జాతీయ అవార్డు గ్రహీత శ్రేయ మిశ్రో ప్రతిభ కనబరిచింది. శ్రేయ ప్రదర్శించిన కూచిపూడి నృత్యానికి పలువురు అభినందించారు. ఈ సందర్భంగా శ్రేయ మిశ్రోకు నిర్వాహకురాలు హరిలక్ష్మి, నాట్యాచార్యులు అర్చన ఉషశ్రీ, మౌనిక తదితరులు మెమొంటోతో సత్కరించారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ విప్లవం



కొత్తూరు: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

● పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ విప్లవం వచ్చిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని కంటి భద్ర గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మహిళలు పేరును ఇళ్ల పట్టాలు, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, విద్యా దీవెన, వసతి దీవెనతోపాటు పలు పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్నందున కొంతమంది మాయమాటలు చెపేందుకు మీ దగ్గరకు వస్తారని, అటువంటి వ్యక్తులను తిప్పికొట్టాలని మహిళలకు పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, బూర్లె శ్రీనివాసరావు, వంబరవల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కలమట రమేష్‌బాబుకు పరామర్శ..

కొత్తూరు మండలంలోని మాతల గ్రామానికి చెందిన కలమట రమేష్‌బాబు ఇటీవల ఇంటి వద్ద ప్రమాదవశాత్తు పడిపోవడంతో గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోమవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. రమేష్‌బాబు భార్య మాతల సర్పంచ్ సుప్రయతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

ఆరు నేలల్లోనే కాగువాడ-రొమదల వంతెన నిర్మాణం చేపట్టాం..

పాతపట్నం: మండలంలోని కాగువాడ-రొమదల వంతెనను ఆరు నేలల్లో నిర్మాణం చేపట్టి ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని, త్వరలో వంతెనను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని కొరసవాడ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కాగువడ-రొమదల వంతన నిర్మాణం చేపడితే సుమారు 30 గ్రామాలకు లబ్ధిచేకురుతుందన్నారు. ఈ వంతనను టీడీపీ నాయకులు తెచ్చినట్లు నమ్మిస్తున్నారని, వారి మాయమాటలు నమ్మవద్దన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి లబ్ధిదారులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. మండల ప్రత్యేకాధికారి ఎం.కరుణాకరరావు, డీటీ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు అర్జునుడు, తాతయ్యలు, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, వైస్ ఎంపీపీ ప్రదీప్, దేవాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.చంద్రయ్య, బి.నారాయణమూర్తి, కర్రి లక్ష్మీనారాయణ, సర్పంచ్ జక్కర ఉమ, ఎంపీటీసీ ఎం.సుగుణకుమారి పాల్గొన్నారు.



పాతపట్నం: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద పాతపట్నం క్లస్టర్ పరిధిలోని పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఈకి సంబంధించిన రుణ మేళా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీలను ఉపయోగించుకోవాలన్నారు. పాతపట్నం, మెళియాపుట్టి, మందస, హిరమండలం, కొత్తూరు మండలాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్యాంకు అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇనాం భూములకు పట్టాలిప్పించండి



అధికారులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య

పోలాకి: మండలంలోని ప్రియాగ్రహారం రెవెన్యూ పరిధిలోని రైతుల సాగులో ఉన్న ఇనాం భూములకు పట్టాలిప్పించాలని ఎంపీటీసీ సభ్యుడు సుంకరి రాంబాబు కోరారు. ఎంపీపీ ముద్దాడ దమయంతి అధ్యక్షతన సోమవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇనాం దారుల ద్వారా అప్పటి రైతులకు సదరు భూములు బహుమతిగా ఇచ్చినట్లు రికార్డులున్నాయని, గతంలో ఈ భూములపై అధికారులు వివరాలు సేకరించి రికార్డు చేశారని గుర్తుచేశారు. జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు సమక్షంలో వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. డోల అంగన్‌వాడీ కేంద్రం, కొత్తరేవు, గంగివలస, మగతపాడు ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువచ్చారు. వైస్ ఎంపీపీ కోట అప్పారావు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డోల ఉదయభాస్కర్, డీటీ పి.శ్రీనివాసరావు, ఏఓ చిరంజీవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు



బజారు వీధిలో ఆక్రమణలు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

నరసన్నపేట: మేజరు పంచాయతీ పరిధిలోని బజారు వీధిలో రోడ్డు మార్జిన్‌లో ఉన్న చిన్న, చిన్న ఆక్రమణలను పంచాయతీ సిబ్బంది సోమవారం తొలగించారు. షాపులు, ఇళ్ల ముందు మెట్లుతో పాటు ఇతర ఆక్రమణలు అధికం కావడంతో వర్షం నీరు పోయేందుకు మార్గంలేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బజారు వీధి దుర్గంధంగా తయారైంది. స్థానికుల ఫిర్యాదు మేరకు సర్పంచ్ బూరల్లి శంకర్ స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి ఆక్రమణలు తీసివేశారు. దుర్గంధాన్ని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సహకారంతో తొలగించారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ అస్తవ్యస్తం కావడంతో ఎక్కడ నీరు అక్కడే నిల్వ అవుతుంది. దీనికి కూడా పరిష్కారం చూపుతామని, అవసరమైతే పంచాయతీ నిధులతో కాలువ నిర్మాణం చేపడతామని సర్పంచ్ తెలిపారు. ఎంపీటీసీ వైశ్యరాజు కేశవరాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు గనగళ్ల శ్రీను పాల్గొన్నారు.

ఆయుర్వేద ఔషధ కిట్లు పంపిణీ



ఔషధ కిట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ సీతామహాలక్ష్మి

నరసన్నపేట: మండలంలోని మడపాం గ్రామంలో గర్భిణులు, బాలింతలు, ఇతర రోగులకు ఏకమూలికా ఆయుర్వేద ఔషధ కిట్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని మాకివలస ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి వి.సీతామహాలక్ష్మి తెలిపారు. గత ఏడాది కాలంగా మడపాంను ఆయుష్ గ్రామంగా ఎంపిక చేసి ఆయుర్వేద వైద్యంపై ప్రజలకు అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు. 14 రకాల ఏకమూలికా ఔషధాల కిట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వీటిని మడపాం విలేజ్ హెల్త్ క్లినిక్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. సోమవారం వీటి పంపిణీని ఆమె ప్రారంభించారు. ఏఎన్ఎం, ఆశల ద్వారా వీటిని అర్హులకు పంపిణీ చేస్తున్నామన్నారు. సర్పంచ్ రాపర్తి ఎరుకోడు, ఎంపీటీసీ రువ్వ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.